
# మితభాషణం

ముళ్లపూడి వెంకటరమణ




## సభకు హాలో పలికినపుడు మిభాణమును మరిచిపోకు అన్నారు పెద్దలు.

## ఏవిటి సార్? ఇంతకీ మిభాణం అనగా అర్థం యేమిటీ అంటారా?

మిభాణం అంటే మిత భాషణం అనగా ఎక్కువగా మితిమించి అనగా అధిక ఎక్కువగా అనగా వినేవాడికి హోవులింతలు వచ్చేలా అనగా చప్పట్ల బదులు చిటికెలు కొడుతూ బోరుకొట్టి పారిపోయేలా అంతగా మాట్లాడడమని అర్థం. అది ధర్మంకాదు కదా! జీవహింస కోవలోకి వస్తుందని డాక్టర్ జంధ్యాలగారు అమితంగా సచిత్రంగా నిరూపించారు గదా!


నిజానికి నేను నంబర్ వన్ 'మిభా'ని అనగా అమిత మిత భాషిని అనగా మితిని అమితంగా మన్నించి మితిమించని మితిలో రెండు వాక్యాలకు అర్థవాక్యాన్నీ అర్థమాటకు పావు మాటనీ పలికేవాడిని, మీరు వెంట వెంటనే చప్పట్లు కొట్టకపోతే నా ప్రసంగానికి ఇచ్చిన కోటా నిముషాల్లో కొంత వృధా అయిపోగలదు.

నేనెవరనుకుంటున్నారు? అనేక సభలలో 'మిభాగ్రేసర చక్రవర్తి' అని బిరుదాలు, సత్కారాలు పొందిన వాడ్ని. ఇహ నేను చప్పట్లకు ఆగను. దయచేసి కొట్టకండి. టైము ఆటో మీటరులా పరుగెడుతోంది. టైము అనగా కాలము. చాలా విలువైనది. దానికి విలువకట్టలేరు. ఎంచేతనంటే కాలము అమూల్యము. బజార్లో మనం మిరపకాయలు కొనగలం చింతపండు కొనగలం, వరుగులు కొనగలం, ఇడ్లీలూ - కిడ్నీలూ కొనగలం, మందులు కొనగలం, మందూ కొనగలం, వేరుశనక్కాయలు కొనగలం, పెట్రోలు కొనగలం, చెప్పులూ, బూట్లూ కొనగలం, గొడుగులూ - గోంగూరా కొనగలం, కథలూ - కాకరకాయలూ కొనగలం, మరమరాలు .... కొనగలం, దేవుడు మేలుచేస్తే ఇళ్లూ వాకిళ్లూ కొనగలం, జిలేబీలూ పూతరేకులూ, చ్యవనప్రాశా చేంతాడు కొనగలం, ఇంకా మైకులు కుర్చీలు, షామియానాలు కొనగలం, బాల్చీలు లాల్చీలు కొనగలం, కానీ కాలాన్ని మాత్రం కొనలేం. కాలాన్ని వృధా చేయటం క్షమించరాని నేరం.

వెళ్లిపోయే నీరు వెనక్కి రాదు సీతా! అన్నాడు రావణబ్రహ్మ.... కాలమూ అంతే! ఈసభా నిర్వాహకులు ఉదయం మా ఇంటికొచ్చారు కుశలప్రశ్నలూ కాఫీలూ ఆత్మస్తుతులూ పరనిందలూ మితంగా కానిచ్చేశాం. అప్పుడు అధ్యక్షుల వారు నాకు మళ్లీ నమస్కరించి నేనంటేవారికి కేవలం గౌరవం మాత్రమే కాదు, మహాభక్తి లెండి - అది వారికున్న అనురాగం ఆ సిగ్గులు చిరు నవ్వులు చూడండి - సరే! వారు నాకు నమస్కరించి "అయ్యా! హనుమాన్లు గారూ! మీరు ఈనాడు మాసభలో మాఆడకపోతే - అనగా మాట్లాడకపోతే అన్నమాటల్లో 'ట్ల' శబ్దాన్ని సగానికిపైగా తగ్గించి 'మాఆడకపోతే' క్లుప్తీకరించారు. అది అన్నమాట 'మిభాశిల్పం', అనగా మితభాషణ శిల్పం, అది మీరు మా ఆడకపోతే మేము సామూహిక సూసైడు కమిట్ చేస్తాం" అన్నారు. సూయి సైడులో 'యి' తగ్గించి మితంగా 'సూసైడు' అన్నారు. అనగా ఆత్మహత్య అనగా ఆత్మను హత్యచేసి అధర్మ కార్యచరణకు కంకణ ధారణచేసి - సారీ! మిభాశిల్పాన్ని విశ్లేష పరచబోయి శాఖాచంక్రమణం అనగా ఒక పాయింటు కొమ్మమీంచి మరో జాయింటురెమ్మమీదకి కోతుల్లా దుమికి - ఆ దుమికే దుర్గుణం చాలామందికుంది సుమండీ! ఆ చాలామందిలో మీరుండర్లెండి!

ఇంతకీ నేం చెప్పవచ్చింది వారు నన్నల్లా బెదిరించగానే అదే ఆత్మను హత్యచేసి అధర్మ మార్గంలో పేట్రేగిపోదామని వారు - చూశారా చూశారా? ఆ నిర్వాహకులు అనే బదులు 'వారు' అనేపదం ద్వారా క్లుప్తీకరణ సాధించాను. మిభాణం శిల్పరహస్యాలు ఇలా ఎన్నో. సరే! వారు అలా అనగానే నేను తల వంచి - "అయ్యా! మీరు ఆత్మహత్యలు మాత్రం చేయకండి. నేను మీక్కావలసి నంతసేపూ మాట్లాడతాను" అన్నాను. 'అన్నా'- 'ను' అనలేదు. గమ నించారా ? అప్పుడు వారు "మాక్కావలిసినంతసేపూ మీరు మాట్లాడలేరూ ఎందుకంటే మీరెంత మాట్లాడినా మాకు తనివితీరదు. తనివే తీరని వారికి విసుగెలా వస్తుందీ? కానీ మీకూ మాకూ మధ్య అజ్ఞాన మూర్ఖాగ్రేసర చక్రవర్తులనే సభాసదులుంటారూ వారికి గంటలు కాదు సెకన్లలో విసుగు వచ్చేస్తుందీ అందువల్ల వారు భయపడి ప్రతి వ్యక్తికీ ఒకే ఒక్క నిమిషం అంటే అక్షరాలా అరవై సెకన్లు కేటాయించారూ అందువల్ల మీరు కూడా అంతే మాట్లాడండీ అరవై సెకన్లు దాటారో ప్రేక్షక గూఢచారులు కరెంటు ఆపేస్తారూ ఆ చీకట్లో బయటికి మోసేస్తారూ తిరిగి లైట్లు వచ్చేసరికి ఇంకోవక్త కనబడి వినబడుతుంటారూ" అని హెచ్చెరుక చేశారు.

"ఛీఛీ! మిభాగ్రేసర చక్రవర్తి బిరుదందుకున్న నాకే మితభాషణం గురించి పాఠాలు చెబుతారా?" అని చర్రున లేచాను. "సరే! ఇది అవమానంగా కాదు ఛాలెంజ్‌గా తీసుకుని అరవై సెకన్లలోనే నేనూ ముగిస్తాను. ఆనక ఏడ్చి మొత్తుకున్నా పెదవి కదపను ఖబడ్దార్' అని నేనూ వార్నింగిచ్చాను. అలా



# తంత్రప్రభ

**నిత్యపుష్టాయై దారిద్ర్యనాశిన్యైనమో**
**నమస్త్రిభువనపాలిన్యై మహాదేవ్యైనమః**

దీపావళి మహాలక్ష్మీపూజకు ప్రసిద్ధం. సాధకులకు ఆ దీపావళి రాత్రి ఆరాధ్యం. దీపావళిరాత్రి చేయవలసిన ఒక అద్వితీయ సాధన గురించి ప్రముఖ తంత్రవేత్త డాక్టర్ నారాయణదత్త శ్రీమాలి తమ గ్రంథాలలో వివరించారు. ఆరాత్రి చేసే సాధనవల్ల లక్ష్మీమూర్తి సాధకుని హృదయంలో ప్రతిష్ఠితమవు తుందంటారు ఆయన. దైవీమూర్తి హృదయంలో ప్రతిష్ఠితం కావడం కన్నా సంపద వేరే ఏ ముంటుంది!

ఆసాధన వివరాలు ఇవిగో- దీపావళి రాత్రి కొద్దిసేపు 'సింహలగ్నం' వుంటుంది. దానిని 'స్థిరలగ్నం' అంటారు. ఆసమయంలో చేసిన సాధన వల్ల లక్ష్మీమూర్తి స్థిరంగా హృదయంలో ప్రతిష్ఠితమవుతుంది.

ఆ సాధన పూర్తయేంత వరకు నిద్రించరాదు. కొద్దిసేపు నిద్ర పోయి లేచి చేయటం వల్ల ప్రయోజనం శూన్యం.

సింహలగ్న కాలానికి 10 నిముషాలముందు కాళ్ళు, చేతులు కడుక్కొని, శుభ్రమైన వస్త్రాలను ధరించి ఉత్తర దిశగా తిరిగి కూచోవాలి.

ఎదురుగా నూనెదీపం వెలిగించి వుంచాలి.

ఆదీపజ్వాలను చూస్తూ కింది మంత్రాన్ని జపించాలి.

**శ్రీం హ్రీం హ్రీం శ్రీం ఓం**

ఆ సాధన పూర్తయే వరకూ దీపజ్వాలను రెప్ప వాల్చకుండా చూడగలగాలి. సాధ్యమైనంత వరకు కనురెప్పలు వాలకుండా వుండాలి. శరీరం స్థిరంగా ఏఅంగమూ కదలకుండా వుండాలి.

సింహలగ్న కాలం కోసం పంచాంగాన్ని కానీ, లగ్న నిపుణులను కానీ సంప్రదించ వచ్చు. లేదా జోధ్‌పూర్‌నుండి వెలువడే 'మంత్ర-యంత్ర-తంత్ర,విజ్ఞాన్ హిందీ మాస పత్రిక నవంబరు సంచిక చూడాలి. దానిలో డాక్టర్ శ్రీమాలి ఆ సమయాన్ని నిర్దేశిస్తారు.

**సేకరణ: వల్లభ.**

---

శపథంచేశాకనే మీముందుకొచ్చానని చెప్పడానికి నేను సవినయంగా గర్విస్తున్నానని సగర్వంగా మనవి చేసుకుంటున్నాను.

ఇందాకనే మనవి చేసినట్టుగా కాలంవిలువైనది. బీరకాయలు బీరకాయలు కొనగలం కానీ కాలాన్ని కొనలేం. కనక ఎక్కువగా మాట్లాడమంటే మీలాగే నాకూ మహాచిరాకు, అసహ్యం, కానీ చాలామందికి ఈ జబ్బుంది. ఇంట్లో వీధిలో సభలో గిభలో ఎదుటివాణ్ని బోరుకొట్టేస్తుంటారు. వినేవాళ్లు అనగా తమరు ఒకముక్కలో చెబితే అర్థంకాని మూఢులా? చెవిటివాళ్లా? అర్థంచేసుకుని చప్పట్లు కొట్టలేని సంస్కార హీనులా? అర్థంచేసుకుని చప్పట్లు చివాట్లు పెట్టలేని అసమర్థులా? అ? కానీ ఈ జ్ఞానం చాలామందికి ఉండదు.

కానీ నేను అతివాగుడువాడిని కానేకానని మీరు ఈపాటికే పసిగట్టే సేవుంటారు. మితవాగుడు వాణ్నని ధ్రిల్లై పోతూ వుంటారు. అయినా మీకు నాకూ మధ్య సభా నిర్వాహకులనే అడ్డగోడవుంది. హు! అరవై సెకన్లుట! అదీ మనకిచ్చిన కోటా! హై! అరవై ఎందుకు? నేను తలుచుకుంటే ఆరుసెకన్లలో అదరగొట్టి ముగించగలను. నేను ముందేమనవి చేసినట్లుగా కాలం వెలకట్టలేని వస్తువు. ఆవును కొనగలం, దూడను కొనగలం దొంగనూ కొనగలం ఉంగరం కొనగలం కానీ కాలాన్ని కొనలేం!

అసలు ప్రసంగానికి నేనివాళ మీకిచ్చిన ప్రసంగం కోటా ఆరు కేవలం ఆరేఆరు సెకన్లు మాత్రమే. సభలో నిజంగా.... చీకటీ మైకు మాత్రమే వుండాలి. అరె! అరె! కరెంటు పోయిందే! మామాటలు వినిపించవా? ఒరే! ఒరే! నన్ను మోసేయకండి నేను నడవగలను? ఏమిటీ? నడిస్తే చాలదా? పరిగెత్తలా? చెప్పులు విసురుతున్నారా? అలాగే. అయితే మీరే మోసేయండి. ఏమిటీ కేకలు, చప్పట్లు? ఇంకా కావాలనా? చాలనా? తిట్టేది నన్నా? నిర్వాహకులనా?

**(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హాస్యోత్సవాలలో శ్రీ ధర్మవరపు సుబ్రహ్మణ్యంగారు చదివి పెట్టిన వ్యాసం)**